# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 29 | జూన్ | 2025 | పేజీలు: 6




## ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

4




## జర్నలిస్టుల పరిస్థితిపై కార్యాచరణ చేపట్టాలి

- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్
- గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆవేదన
- పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరమని వెల్లడి
- మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక, నూతన అధ్యక్షుడిగా పార్వతి సురేష్, ప్రధాన కార్యదర్శి గా బండి రవి

2

## జర్నలిస్ట్ స్వేచ్ఛకు నివాళి

- సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి.
- ఆత్మహత్యలే పరిష్కారం కాదు. ప్రతి మహిళ వీరనారులు కావాలి.
- ఆలోచనతో ముందడుగు వేయండి.
- మానసిక దృఢత్వంలో మహిళలే ముందు. స్వేచ్ఛకు న్యాయం జరగాలి.
- బోథ్ పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు సూది నరేష్



**బోథ్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టుబిడ్డ వోటర్కర్ స్వేచ్ఛ గత రాత్రి హైదరాబాదులోని ఆమె నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం బోథ్ పాత్రికేయుల ఆధ్వర్యంలో స్వేచ్ఛ చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ స్వేచ్ఛకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి సమస్యకు ఆత్మహత్యలే పరిష్కారం కాదని, ఆలోచనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రతి మహిళ జీవితంలో వచ్చే కష్టాలను ధైర్యంగా ఎదురుకొంటూ పరిష్కార దిశగా ఆలోచించాలని తెలిపారు. మహిళలే మానసికంగా ఎంతో దృఢమైన వారిని ఇలా ఆత్మహత్యలు ఎవరు చేసుకోవద్దని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ వీరనారులుగా తయారు అవ్వాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం ఎప్పుడూ అందుబాటులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘం సభ్యులు, జనరల్ సెక్రెటరీ రమణ గౌడ్, ఇర్ల గంగాధర్ , పురుషోత్తం, షేక్ అలీ, స్థాయిని గంగాధర్, దేవదాస్ , నందు, శ్రీధర్. చంద్రకాంత్ రెడ్డి, రమేష్, పాల్గొన్నారు.



2

## బురద దారి.. పడుతౌరు జారి

- నాయకుల లోపం అభివృద్ధికి శాపం
- ఆ దారి అస్తవ్యస్తం అధ్వాన్నం
- బురదను తలపిస్తున్న రోడ్డు
- పట్టించుకునే నాథుడే కరువాయే
- దారి కష్టాలు దేవుడెరుగు
- ఇంకెన్నాళ్లు ఈ బురద కష్టాలు
- రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలి
- సోనాల గ్రామ ప్రజలు



2

## ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల కృషి

ఎమ్మెల్యే పాయల్ శంకర్

# ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేల కృషి

ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధి దారులకు అందేలా తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయలు శంకర్ అన్నా రు. శనివారం జైనాథ్ . బేల సాత్నాల, బోరజ్ మండలాల్లో క ళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం చెక్కుల పంపి ణీ కార్యక్రమం చేపట్టారు. జైన థ్ మండలంలోని రైతు వేదిక కార్యాలయంలో మండలాలకు చెందిన చెందిన 38 మంది ల బ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే పా యల్ శంకర్ ముఖ్య అథితిగా హాజరై లబ్దిదారులకు చెక్కుల ను అందిస్తు వివరాలను తెలు సుకున్నారు. ప్రభుత్వాలు ఎవై న పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కరుణా కర్ రెడ్డి, రాకేష్ రెడ్డి,అశోక్ రెడ్డి రమేష్ రెడ్డి, సన్నీ, రాకేష్ రాందాస్, రమేష్, విశాల్, జీవన్ త దితరులు ఉన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

జిల్లా విద్యాశాఖ అధికారి ఏనుగు శ్రీనివాసరెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసు కునేందుకు చివరి తేదీ వచ్చే 13 వరకు ఉందని జిల్లా విద్యా శాఖ అధికారి ఏనుగు శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు ఉ త్తమ ఉపాధ్యాయ పురస్కారం కొరకు ఆన్ లైన్ ద్వారా ప్రభు త్వ వెబ్సైట్ ద్వారా ఈనెల 23 నుంచి వచ్చేనెల జులై 13వ తేదీ వరకు దరఖాస్తులు చేసు కొ ని దాని ప్రతిని ప్రింట్ అవుట్ కాఫీతో సహా వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారి ఆదిలా బాద్ కార్యాలయంలో సమ ర్పించాలని ఆయన సూచించారు.

# రుతికను సన్మానించిన పాత్రికేయులు

భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

బోథ్ పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు సూది నరేష్



**బోథ్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన రుతిక ను బోథ్ పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ లా సెట్ లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు పొంది ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం హర్షనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఆ రంగంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఆడపిల్లను ఉన్నత విద్య వైపు ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. దీంతో సమాజం సమానత్వ మనగడ కొనసాగిస్తుందని తెలిపారు. ఏదేమైనా మృతిక లాంటి ఆణి ముత్యాలుగా ప్రతి అమ్మాయి తయారవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రమణ గౌడ్, పురుషోత్తం, షేక్ అలీ, సాయిని గంగాధర్, ఇర్ల గంగాధర్, శ్రీధర్, దేవిదాస్, చంద్రకాంత్ రెడ్డి, నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పరిస్థితిపై కార్యాచరణ చేపట్టాలి

- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్
- గ్రామీణ జర్నలిస్టుల పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆవేదన
- పదిహేను రోజుల్లో నలుగురు జర్నలిస్టుల మృతి చెందడం బాధాకరమని వెల్లడి
- మంచిర్యాల జిల్లా కార్యవర్గం ఎన్నిక, నూతన అధ్యక్షుడిగా పార్వతి సురేష్, ప్రధాన కార్యదర్శి గా బండి రవి



**బెల్లంపల్లి, జూన్ 28(ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితులు చాలా ఆవేదన కరంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ బాపోయారు. గడచిన 15 రోజుల్లోనే నలుగురు జర్నలిస్టులు మృత్యువాత పడటం ఆవేదనకరమని కూడా ఆయన చెప్పారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటులో భాగంగా శనివారం అయిన జిల్లా కేంద్రానికి వచ్చారు. స్థానిక సీ-4 ఛానల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కరుణాకర్ మాట్లాడారు. పత్రిక, మీడియా చానల్స్ యాజమాన్యాల లక్ష్యాలు, వేధిం పులకు తాళలేక మానసిక ఒత్తిళ్లకు లోనై జర్నలిస్టుల ముద్రవాతం మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలి స్టుల ఆత్మహత్యలపై స్పందించి ప్రత్యేక కార్యచరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ విషయానికొస్తే జిల్లా కమిటీలు దాదాపు అన్ని మండలాలకు ప్రాతినిధ్యం తగ్గేలా చూస్తామనేని హామీ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రెండు మూడు రోజుల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకొని అధికారికంగా జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించను కరుణాకర్ వెల్లడించారు. కాగా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పార్వతి రాజేష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పరశురామ్, దుస్స శివప్రసాద్, ఈదునూరీ సారంగరావు ఆధ్వర్యంలో కమిటీ నియమించడం జరిగింది..

## నూతన జిల్లా కమిటీ...

వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మంచి ర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా పార్వతి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ రవి గౌడ్‌ను ఎన్నుకోగా కమిటీ సలహాదా రులుగా బీరం రవి, మట్టే రవీందర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షు లుగా కనుకుంట్ల వెంకట రాజ్, అల్లంల కుమార స్వామి, మామిడాల రవీందర్, పిను మల్ల గట్టయ్య, కోశాధికారిగా డేగ ఆంజనే యులు, సంయుక్త కార్యదర్శులుగా కంది రాజేష్, కొల్లూరి తిరుపతిని ఎన్నుకున్నారు. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా పూర్తి స్థాయి కమిటీ త్వరలో నియమించడం జరుగుతుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ణాకర్ వివరించారు.

# కోతులను తరిమిన గ్రామ ప్రజలు

**కడెం,జూన్ 28 (ప్రజాజ్యోతి):** మండలంలోని పలు గ్రామా లలో కోతులు తిష్ట వేయడంతో గ్రామాలలోని ప్రజలు బెంబేలె త్తిపోతున్నారు. రోజురోజుకు వాటి బెడద పెరుగుతుండడం తో ఇబ్బందులు తప్పడం లే దు. అయితే కడెం మండలం లోని లింగాపూర్ గ్రామంలో ప్ర జలపై కోతులు దాడులు చేస్తు న్నాయి. ప్రజలు కోతుల తిప్ప లు తప్పించుకోవడం కొరకు ఊరంతా ఒక్కటై విధి, విధికి తిరుగుతూ కోతులను గ్రామం నుండి ఊరి చివరకు వెళ్ళ గొ ట్టారు. గ్రామ అటవీ ప్రాంతంలో పండ్ల తోటలు లేకపోవడంతో కోతులు గ్రామాలు, రోడ్లపై తిష్ట వేస్తున్నాయని, ప్రజలు వాపో తున్నారు. అధికారులు ఇప్ప టికైనా గ్రామ శివారు ప్రాంతా లు, అడవుల్లో జామ, సపోటా, మామిడి, రాగి, బత్తాయి, జీడి, చింత, గంగా నేరడి పండ్ల, చెట్ల ను పెంచితే కోతుల బాధ త ప్పుతుందని స్థానిక ప్రజలు కో రుతున్నారు.



# బురద దారి.. పడతారు జారీ

- నాయకుల లోపం అభివృద్ధికి శాపం
- ఆ దారి అస్తవ్యస్తం అధ్వాన్నం
- బురదను తలపిస్తున్న రోడ్డు
- పట్టించుకునే నాథుడే కరువాయే
- దారి కష్టాలు దేవుడెరుగు
- ఇంకెన్నాళ్లు ఈ బురద కష్టాలు
- రోడ్డు నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలి
- సోనాల గ్రామ ప్రజలు



**బోథ్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని ప్రధాన దారి చిన్నపాటి చినుకులకే బురదమయంగా మారడంతో నడవ డానికి కష్టంగా ఉండి తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నట్లు సోనాల గ్రామ ప్రజలు పేర్కొం టున్నారు. సోనాల గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల కురిసిన చిన్న వర్షాని కే రోడ్డు మొత్తం బురదమయంగా మారి నడక సాగించడంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన గ్రామమైనప్పటికీ రోడ్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని వాపోయారు. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని బురద కష్టాల నుండి కాపాడే నాథుడే కరువయ్యారని తెలిపారు. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తూ అభివృద్ధికి శాపంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. ఇకనైనా మేలుకొని రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల దారి కష్టాలను తీర్చడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పేరుకే మండల కేంద్రం దారి మొత్తం బురదమయం అభివృద్ధికి ఆమడ దూరంగా కనిపించడంలో ఎటువంటి సందేహం లేదని విమర్శించారు. ఇకనైనా మేలుకొని రోడ్డు నిర్మాణం జరిగేలా నాయకుల కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. తమ కష్టాలను తీర్చే నాథుడే కరువయ్యారని. అధికారులు సైతం ఈ విషయంపై దృష్టి సారించి దారి కష్టాలకు విముక్తి కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సర్కారు దావఖానలో గోలీల కొరత



**కొమరం భీం జిల్లా, ప్రతినిధి జూన్ 28 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం కోసం పెద్దపెద్ద ఆస్పత్రులను ప్రజల సేవ కోసం నిర్మాణం చేపడితే ఆ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతను సృష్టిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని పరిస్థితి కొమురం భీం జిల్లాలో గల పెద్ద ఆస్పత్రిలో వివిధ మండలాల్లో గల ఆసుపత్రుల్లో మందుల కొరత వైద్యుల కొరత ఆరా కోరా సిబ్బందితో ప్రభుత్వ దావ ఖానాలు అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు కొమరం భీం జిల్లా వాంకిడి ప్రభుత్వ ఆసు పత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులు మందులను బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని రోగులు గర్భిణీలు ఆరోపించారు ఆస్పత్రిలో సరైన వైద్యం అందడం లేదని వాపోయారు మందుల కొరత ఉందని డాక్టర్లు సమయానికి ఆసుపత్రికి రారని మౌలిక వసతులు సరిగ్గా లేవని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పం దించి ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు కల్పించి మందుల కొడతా తీర్చాలని రోగులు కోరారు నేను రాను బిడ్డో సర్కారు దావకానుక అనే పాట గుర్తొచ్చేలా ఉందన్నారు. వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలని ఎన్‌హెచ్ఆర్‌సి కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రిలో చిట్టీలు రాసి మందులను బయట నుంచి ప్రైవేట్ మెడికల్ షాపుల నుంచి రోగులతో తెప్పిస్తు న్నారని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్పందించి ప్రభుత్వ వాంకిడి ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని,ఆస్పత్రికి డాక్టర్లు సమయానికి వచ్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# జులై 1న ఇచ్చోడ సిపిఐ మండల మహాసభ

**ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయండి**

**మండల కార్యదర్శి గంగయ్య**

**ఇచ్చోడ రూరల్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** సిపిఐ ఇచ్చోడ మండల నాలు గవ మహాసభ జులై 1 న నిర్వ హించ నున్నట్లు మండల కార్య దర్శి కల్లెపల్లి గంగయ్య తెలిపా రు. ఈ మహాసభలో ప్రతీ ఒక్క రూ కార్మికుల, కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు కర్షకులకు సిపిఐ నాయకులకు. పిలుపు నిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కా ర్యదర్శి సిర్ర దేవేందర్ ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని దృష్టిలో ఉంచు కొని అన్ని కార్మిక సంఘాల నా యకులు, ప్రజాసంఘాల నా యకులు, ఏఐటీయూసీ కార్య కర్తలు అందరూ ఈ సమావేశా నికి హాజరై విజయవంతం చే యాలని కోరారు. ఇచ్చోడ సిపిఐ. మండల కార్యదర్శి కల్లపెల్లి గంగయ్య ఆద్వర్యంలో ఇచ్చో డ మార్కెట్ ఆఫీస్, ఎమ్మెల్సెస్ పాయింట్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద ని, ఇచ్చోడ మండల కమిటీ సిపిఐ పార్టీ నాయకులు కార్య క ర్తలు అభిమానులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.




# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వాజిద్ తండ్రి ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. యువకుడి దుర్మరణం

**బెల్లంపల్లి, జూన్ 28(ప్రజాజ్యోతి):** ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మరణించిన ఘటన తాండూరులో చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం.. కన్నేపల్లి మండలం టేకుల పల్లికి చెందిన విఘ్నేశ్(21) శనివారం తెల్లవారుజామున ట్రాక్టర్పై అచలాపూర్ వైపు వస్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలో పడింది. ప్రమాదంలో విఘ్నేశ్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి తండ్రి కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేశారు.




## నిర్మల్ ప్రెస్ క్లబ్

# నూతన కార్యవర్గం ఎన్నిక

**లక్ష్మణ చాంద, జూన్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శనివారం రోజున ఆర్కే కన్వెన్షన్ హాల్లో ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. అధ్యక్షులు: రాసం శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బాస లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు: రాంపెల్లి నరేందర్, పూసాల పోశెట్టి, యోగేష్, ఇఫ్తేకర్ అహ్మద్, కోశాధి కారి: కోదూరు సందీప్, సాహకోశాధికారి: రామెల్ల రాజేశ్వర్ , సాంస్కృతిక కార్యదర్శి: బొడ్డు వేణుగోపాల్ గౌడ్, కార్యదర్శులు: మండాజీ మారుతి, బొద్దుల భాను, వసీవుల్లా ఖాన్, ప్రచార కార్యదర్శి: శివకుమార్, కార్యనిర్వాహన కార్యదర్శి: జగన్నాథం శ్రీనివాస చారి, సంయుక్త కార్యదర్శి వాకులాభరణం ప్రశాంత్ , కార్యవర్గ సభ్యులు: జల్దా మనోజ్, బత్తూరికైలాస్, చందుల సాయన్న పసుపుల రాజేష్, మోసిన్ బిన్ మహమ్మద్ , గౌరవ సభ్యులు ధర్మపురి శ్రీనివాస స్వామి, కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య, రామ్మహేందర్, మహేష్ రావు, గుమ్ముల అశోక్ , జి.రామేశ్వర్, ఎం.ఏ.వసీం, ముఖీమ్‌లు ఎన్నికైనారు.

# ఎమ్మెల్యేని కలసిన సిఐ ప్రసాద్



**ఖానాపూర్ జూన్ 28 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజ కవర్గంలోని ఉట్నూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌ని ఉట్నూర్ నూతన సిఐ మడవి ప్రసాద్‌రావు మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలతో మమే కంగా ఉండాలని సూచించారు.

# మైనర్ బాలికను అమ్మిన దంపతుల అరెస్ట్

- మానవ అక్రమ రవాణా చేస్తున్న ముఠా
- మైనర్ అమ్మాయిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించి న పోలీసులు
- ఆదివాసి మైనర్ అమ్మాయిని రాజస్థాన్‌కు రూ.10 వేలకు అమ్మిన నిందితు లు
- భీంపూర్ పోలీస్ స్టేషన్లో ముగ్గురిపై కేసు నమోదు
- ఒక సెల్ ఫోన్, 2 వేలు నగదు స్వాధీనం
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** రూ 10వేలకు మైనర్ బాలికను అమ్మిన దంపతుల ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి న ట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.శని వా రం సాయంత్రం తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మానవ అక్రమ ర వాణా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు డిఎస్పిఎల్ జీవన్ రె డ్డి స్పష్టం చేశారు. మైనర్ అమ్మాయిని రక్షించి కుటుంబ స భ్యులకు జిల్లా పోలీసులు అ ప్పగించారని, ఆదివాసి మైనర్ అమ్మాయిని రాజస్థాన్ కు చెం దిన యువకుని కీ అమ్మిన నిం దితులు (దంపతులు) పై భీం పూర్ పోలీస్ స్టేషన్ లో ముగ్గు రిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మైనర్ బాలికను అ మ్మిన భార్యాభర్తలను సైతం అరెస్టు చేసినట్లు తెలిపారు. మహారాష్ట్ర నుండి ఆదిలాబా ద్ జిల్లాకు వచ్చి ఈ నేరానికి పాల్పడిన ఇద్దరు దంపతులు మైనర్ అమ్మాయిని రాజస్థాన్ లోని యువకుడికి అమ్మేసిన నిందితుల పై మైనర్ బాలికపై లైంగిక దాడి చేసిన రాజస్థాన్ యువకునిపై రేప్, పోక్సో కేసు లు నమోదు చేసినట్లు పేర్కొ న్నారు. మైనర్ అమ్మాయిని అ మ్మిన దంపతులపై కిడ్నాప్, హ్యూమెన్ ట్రాఫికింగ్ కేసుల నమోదు చేసినట్లు పేర్కొన్నా రు. రూ 10 వేలకు మైనర్ అ మ్మాయిని అమ్మేసిన దం పతు ల వద్ద నుంచి ఒక సెల్ఫోన్ 2 వేలు నగదు స్వాధీనం చేసుకు న్నట్లు డిఎస్పీ వివరించారు.

**నిందితుల వివరాలు:** ఎ1) కరణ్ ఏ భగవత్ మీనన్. ఎ2) నిర్మల బాపుణ్య ఆత్రం (47) ఔ/శీ బాపుణ్య ఆత్రం, కిన్హి గ్రామం, ఘటంజి, యవత్ మాల్ జిల్లా, మహారాష్ట్ర. ఎ3) బాపుణ్య రాజారాం ఆ త్రం(49) ం/శీ రాజారాం ఆత్రం, కిన్హి గ్రామం, ఘటంజి, యవత్ మాల్ జిల్లా, మహారాష్ట్ర.

**వివరాలు ఇలా ఉన్నాయి...** శనివారం స్థానిక ఆదిలాబాద్ డిఎస్పీ కార్యాలయంలో డి ఎస్పిఎల్ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివ రాలను వెల్లడించారు. బాధిత బాలిక పదవ తరగతి చదువు తోంది, ప్రస్తుతం ఆమె తన ఇంటిలో నివసిస్తోంది. ఆమె తల్లి బంధువుల ఇంట్లో ఉంటూ పె రుగుతోంది. 02-06-2025 ఉ దయం, ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఎ 2 ఆత్రం నిర్మల బాపుణ్య, ఎ3 మాత్రం బాపుణ్య రాజారాం ఆమె ఇం టికి వచ్చి అబద్ధాలు చెప్పి ఆ మెను తీసుకెళ్లారు. మహా రా ష్ట్ర రాష్ట్రంలోని కిన్హిలో ఒక కా ర్యక్రమం ఉందని చెప్పి, ఎ2, ఎ3 ఆమెను ఆదిలాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడినుండి బ స్సులో నాగ్‌పూర్‌కు తీసుకెళ్లారు. అక్కడి నుండి ట్రైన్‌లో రా జస్థాన్‌లోని కోటకు తీసుకెళ్లా రు. తర్వాత ఆమెను ఒక తె లియని గ్రామానికి తీసుకెళ్లా రు. అక్కడ ఆమెను భయపెట్టి ఒక వ్యక్తి (ఎ1 కరణ్ ఏ భగవ త్)కి అప్పగించారు.ఎ2, ఎ3 లు కరణ్ ఏ భగవత్ వద్ద నుం డి రూ.10,000/- తీసుకున్నా రు. ఆ తర్వాత కరణ్ ఏ భగవ త్ ఆమెను తన ఇంటిలో అక్ర మంగా నిర్బంధించి, పలు మా ర్లు శారీరక సంబంధం పెట్టుకు న్నాడు. ఆమె మామ (తల్లి బం ధువు) పలువురు బంధువుల ఇళ్లలో ఆమెను వెతికారు. చివ రికి గత 22 న బీంపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అ నంతరం కరణ్ కు నిర్మల (ఎ2) ద్వారా విషయం తెలిసింది. గత 23 న కరణ్ బాధిత బాలి కను నిర్మలకు అప్పగించాడు. వారు ట్రైన్‌లో ఆదిలాబాద్‌కు వచ్చారు. 25న బాధిత బాలిక తన ఇంటికి వచ్చింది. కరణ్ కు ఇదివరకే పెండ్లి అయి విడిపో వడం జరిగిందని విచారణలో తెలిసిందని ఆదిలాబాద్ డి ఎస్పిఎల్ జీవన్ రెడ్డి తెలిపా రు. నిందితులను శనివారం ట్రైన్ మార్గంలో ఆదిలాబాద్ నుండి పారిపోతుండగా రైల్వే స్టేషన్ లో పట్టుకోవడం జరి గిం దని తెలిపారు. నిందితుల వద్ద నుండి ఒక సెల్ ఫోను, 2000 రూపాయల నగదును స్వాధీ నం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ ర వాణాకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోబడ తాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనత్ సీఐ డి సాయినాథ్, బీంపూర్ ఎస్సై బి పీర్ సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన తవక్కల్ విద్యార్థులు

**రామకృష్ణాపూర్, జూన్ 28 (ప్రజాజ్యోతి):** గత విద్యా సంవత్సరం జాతీయస్థాయిలో నిర్వహించిన సిమ్స్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్టులో పట్టణానికి చెందిన తవక్కల్ విద్యా సంస్థల్లో చదువుతున్న పలువురు విద్యార్థులకు జాతీయస్థాయి ర్యాంకులు వచ్చాయని తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియచేశారు. మందమర్రిలోని తవక్కల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న టీ. తన్విశ్రీ జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్, రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో 9వ చదువుతున్న అబూ హురైరా జాతీయస్థాయి లో 3వ ర్యాంక్, 4వ తరగతి చదువుతున్న ఎన్. వీధిషా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్, 5వ తరగతి చదువుతున్న ఏ.సాయి సృజన్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించారని తెలిపారు. ఈ ర్యాంక్ లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను హైద్రాబాద్ లోని బాగ్ లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ క్రీడా కారుడైన తెలంగాణ రాష్ట్ర మొదటి అర్జున అవార్డ్ గ్రహీత అనూప్ కుమార్ యామ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం, నగదు పురాస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేశారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రతి సంవత్సరము ఇలాంటి అద్భుతమైన ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.






# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ లో ఇస్కాన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగన్నాథుని రథయాత్ర వైభ వంగా సాగింది. మథుర జిన్నిం గ్ ఆవరణ లో దేవతా మూర్తు లకు ప్రత్యేక పూజలు నిర్వహిం చిన అనంతరం పూలతో అం దంగా అలంకరించిన వాహనం లో ఉంచి శోభాయాత్ర నిర్వ హించారు. ఈ యాత్ర ను ఎం పీ గోడం నగేష్, ఎమ్మెల్యే పా యల్ శంకర్ లు పాల్గొని ప్రా రంభించారు. ముందుగా శోభా యాత్రలో భాగంగా ఎంపీ, ఎ మ్మెల్యే రోడ్లను ఊడిచి రథాన్ని తాడుతో లాగారు. జగన్నాథు ని దీవెన లతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లాలా ము న్నా, ఆకుల ప్రవీణ్, సంతోష్, అశోక్ రెడ్డి, శివ, ముకుంద్ త దితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలంలో పాగా

### చింతలపల్లిలో అధికారపార్టీ నేతల ఆగడాలు కొమ్ముకాస్తున్న అధికారయంత్రాంగం



**ప్రజాజ్యోతి, జూన్ 28 (చెన్నూరు):** ప్రభుత్వ స్థలాన్ని అధికారపార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆక్రమించి యదేశ్ఛగా ఇళ్ల నిర్మాణం చేస్తున్న వ్యవ హారం ఆలస్యంగా వెలుగు చూసింది. మండలంలోని చింతల పల్లి శివారు సర్వే నెం 108/2లో గల 10గుంటల ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శిని మచ్చిగ చేసుకొని తప్పుడు పద్ధతిన ఇంటి నెంబర్లు పొంది ఇళ్ల నిర్మాణం చేపడుతుండడం స్థానికంగా విమర్శలకు తావిస్తోంది. గ్రామ పంచాయతీ కార్యాల యానికి వెళ్లే దారిలోనే అక్రమ ఇంటి నిర్మాణం చేపడు తున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి చూసి చూడనట్లు వ్యవహారిస్తూ, కళ్ళ ముందే కట్టడాలు నిర్మిస్తున్నా ఉన్నతాధికారులకు కనీసం పిర్యాదు చేయకుండా అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నాడని, పంచాయతీ కార్యదర్శి సహకారంతో తప్పుడు పద్దతిలో పొందిన ఇంటి నెంబర్లనే ఆధారంగా చేసుకొని అక్రమార్కులు హై కోర్టును సైతం ఆశ్రయించి అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతంలో తప్పుడు ఆధారాలతో అధికారులను ఇబ్బందులకు గురి చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించినా వీరి ఆగడాలు సాగుతున్నాయని, ఓ పక్క మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో అక్రమా లకు తావివ్వమంటూ చెబుతున్నప్పటికీ, ఆయన పార్టీకి చెందిన నాయకులే ప్రభుత్వ స్థలాలను ఆక్రమి స్తుండడంపై స్థానికులు పలు రకాలుగా చర్చించు కుంటున్నారు.

మంత్రి మాటలు సొంత పార్టీ నేతలే పెడచెవిన పెడుతూ అక్రమాలకు పాల్పడు తుండడం స్థానికంగా అనుమానాలకు తావిస్తున్నాయని, ఇప్పటి కైనా ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న సొంత పార్టీ నాయకులపై, అక్రమార్కులకు అండగా నిలుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమార్కులపై అధికారులు చర్యలు చేపట్టాలి

చింతలపల్లి గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని అధికారుల సహకారంతోనే అధికారపార్టీ నాయకులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తో పాటు చెన్నూరు తహసీల్దార్, ఎంపీడీవోకు పిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన కనీస భాద్యత అధికారులపై ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ స్థలానికి రక్షణ కల్పించాలి.




– చింతలపల్లి గ్రామస్తులు

# పీవీ సేవలు చిరస్మరణీయం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జోన్ 28 (ప్రజాజ్యోతి):** దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు కృషి చేసిన మహానేత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీవీ నరసింహారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనాడు దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి,ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ నరసింహారావుదని అన్నారు. తీవ్ర వాదాన్ని అణిచివేసేందుకు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. వారు దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలు మరువ లేనివి అని అన్నారు.

# దేవాలయ లెక్కలు అప్పజెప్పిన కమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్

**ఖానాపూర్ జూన్ 28( ప్రజా జ్యోతి ):** భక్తాజూలతే గత 28 సంవత్సరాల క్రితం నిర్మించిన జంగల్ హనుమాన్ శివ సాయి మందిరానికి సంబంధించిన జమ ఖర్చులను అధ్యక్షులు అంకం రాజేందర్ శనివారం కమిటీ సభ్యుల సమక్షంలో అప్పజెప్పారు. 17 లక్షల 7 వెల 108 రూపాయలు జమ కాగా 15 లక్షల 39వేల 506 రూపాయలు ఖర్చు అయిందని మిగతా 1 లక్ష 67వెల 602 రూపాయలు ఆలయంలో మిగిలి ఉన్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ తెలిపారు. తన పరిధిలోని అధ్యక్ష కాలంలో బాబా వార్షికోత్సవంలో సహకరించిన ఆలయ కమిటీతో పాటు వ్యాపార సంస్థలు చందాదారులు బాబా భక్తులకు వార్షికోత్స వంలో సేవలందించిన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదివాసులను అవమానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

- ఆగ్రహించిన ఆదివాసులు
- మంత్రి ని భర్తరఫ్ చేయాలి
- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపూరావు
- కుంరం భీం విగ్రహానికి వినతి పత్రం



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాం ప్లెక్స్‌లో జరిగిన ఆదివాసి గిరిజనుల సమావేశంలో జిల్లా ఇ న్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు ఆదివాసి గిరిజనులను అ వమానపరిచారని ఆయన ను తక్షణమే మంత్రి పదవి నుంచి భర్త రఫ్ చేయాలని తుడుం దె బ్బజిల్లా అధ్యక్షుడు పుర్క బా పూరావు డిమాండ్ చేశారు. ఈ మెరకు కెబి కాంప్లెక్స్ లో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పలువురు తుడుం దెబ్బ నా యకులతో కలిసి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది వాసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమా వేశానికి కుల సంఘాలు, ఆదివాసి పెద్దలు, తొమ్మిది తెగల నాయ కులు అందరినీ పిలవడంతో వెళ్లడం జరిగిందని, అయితే ఆ సంఘ నాయకుల అభిప్రా యాలు చెప్పాల్సిఉంటుందని తమకు చెప్పి, ఎవ్వరి అభిప్రా యాలు తీసుకోకుండా మధ్య లోనే నిలిపి వేసి సమావేశం నుంచి బయటకి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావ్ వెళ్లి పోయి అవమాన ప రిచారని ఆరోపించారు. ఆది వాసీ కులపెద్దలతో మాట్లాడ కుండా జిఓ నెంబర్ 49 కొన సాగేలా మాట్లాడిన మంత్రి కనీ సం ఆ దివాసీకుల సంఘాల పెద్దల వినతి పత్రం తీసుకోకుండా ఆదివాసీలను మంత్రి జూపల్లి కృష్ణారావు అవమాన పరిచారని అన్నారు. గతంలో ఉన్న ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎప్పుడు కూడా ఈ విధంగా ఆదివాసి గిరిజనులను అవమాన పరచ లేద ని, సామరస్యంగా ఆదివాసి పె ద్దలు, కుల సంఘాల పెద్దలు, ఆదివాసి సంఘాల అభిప్రాయం ముఖ్యమంత్రి వద్దకు గత ఇన్చార్జి మంత్రి తీసుకొని వెళ్లేవారిని, కానీ ఇప్పుడు నూతనం గా వచ్చిన మంత్రి ఆది వాసులకు కనీసం మాట్లాడే అ వకాశము ఇవ్వకుండా చులక నగా, సభను మద్యం తరంలో నే, సమయం లేదని వెళ్ళి పో యి ఆదివాసులను అవ మా నించారని, దీంతో ఆదివాసు లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర సన వ్యక్తం చేశారు. అనంతరం ఉట్నూర్ కుంరంభీం కాంప్లెక్స్‌లో అఉన్న కుంరంభీం విగ్రహా నికి వినతిపత్రం ఇచ్చి జల్,జం గల్, జమీన్ హమారా హయ్ అని, ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రి విధానంను తీవ్రంగా ఆదివాసీ హక్కుల పొరట సమితి (తుడుందెబ్బ) నాయకులు ఖండించారు. ఈ కార్యక్ర మంలో తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పుర్క బాపూరావు, తోపాటు తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు వెట్టి మనోజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కోవవిజయ్ కు మర్, తుడుందెబ్బ కుంరం భీం జిల్లా అధ్యక్షులు సలాం వ రుణ్, ఆదివాసీ విద్యార్థి సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శికనక రమేష్,ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెం ట్ పెందూర్ త్రిమూర్తి, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు మె స్రం మోతిరాం, తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో మరణించిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల చెక్కు పంపిణీ



**ఖానాపూర్ జూన్ 28( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో విపరీతమైన కోతుల వల్ల అనేక అనర్థాలు జరిగి ఎంతోమంది గాయపడి ఒక స్త్రీ మృతి చెందడం దురదృష్టకరం అయితే ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో ప్రత్యేక కృషితో మృతురాలి కుటుంబ సభ్యులకు 10 లక్షల చెక్కును శనివారం పంపిణీచేసారు పట్టణంలోని 11వ వార్డు విద్య నగర్ కాలానికి చెందిన మహిళ బొంగోని లక్ష్మీ పై కోతులు దాడి చేయడంతో జారీ కింద పడి మరణించిందని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలందరు డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం తీసుకోవాలని భీమా చేస్తే కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. గతంలో ఇలాంటి వాటికి రూ.1 లక్ష లోపు మాత్రమే మంజూరయ్యేవని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంరక్షణ ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పది లక్షలకు పెంచిందన్నారు ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారి ఖానాపూర్ పట్టణాని కె మంజూరు కావడం దీనికి ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ భోజ్జు పటేల్ ప్రత్యేక కృషిఅని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా జిల్లా అధికారి పి.డి సుభాష్,మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మజిద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,మాజీ ఉపాధ్యక్షులు కావాలి సంతోష్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా,పరిమి సురేష్,అమనుల్లా ఖాన్,మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీమ్ ఖాన్,షౌకత్ పాషా,తోట సత్యం కంటమ్ రవి కమల్ రాజ్ , మడిగేల గంగధర్, అద్వల శంకర్ అశోక్,శివ,స్త్రీ నిధి మేనేజర్ మహేందర్, మెప్మా సిబ్బంది స్వయం సహాయక సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్‌కు సన్మానం



**రామకృష్ణాపూర్, జూన్ 28,(ప్రజాజ్యోతి):** సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా పట్టణ సమితి ఆధ్వర్యంలో రామడుగు లక్ష్మణ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా మహా సభలో చేసిన తీర్మానలు, పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యల పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, రవీంద్రఖని రైల్వే స్టేషన్లో ఎక్స్‌ప్రెస్‌రైలు ఆపాలని, మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, అర్హులైన పేదవారికి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మం జూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్ప కాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి, వనం సత్య నారాయణ, కదండి సాంబయ్య, మామిడి గోపి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మనమ్మ, మాదాసు శంకర్, పోలవేణి చందర్, భీమయ్య, మారిపల్లి శంకర్,రాజు, బోయపోతుల కొమురయ్య, కరుకూరి రాయలింగు, పోతర్ల రాములు, చిర్ల ముకుందు, ఎండి హుస్సేన్, గురు వయ్య, జంగంపల్లి సత్తన్న, చిరంజీవి, బత్తుల మొగిలి పాల్గొన్నారు.

## శాంతి నగర్‌లో
# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**ఆదిలాబాద్ టౌన్ జూన్ 28, (ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ పట్టణంలోని 34 వ వార్డ్ శాంతినగర్ లో శనివా రం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజచేశారు. హౌసింగ్ ఏఈ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో మొదటగా షేక్ రిజ్వానాకు చెందిన ఇందిరమ్మ ఇళ్లు కి ముగ్గు పోసి భూమి పూజ చే శారు. ఈ సందర్భంగా హౌసిం గ్ ఏఈ నసీర్ అహ్మద్ మాట్లా డుతూ ఇందిరమ్మ లబ్ధిదారు లు తొందరగా ఇళ్లను నిర్మించు కోవాలని చెప్పారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 550 గజాలలో మాత్రమే ఇళ్లు నిర్మించాలని చెప్పారు. ఇంటి నిర్మాణం లో 9 పిల్లర్లు ఉండే విధంగా చేయాలని చెప్పారు. మొదటి విడతగా బేస్మెంట్ కు లక్ష రూపా యలు, దశల వారిగా లబ్ధిదా రుల ఖాతా లో జమ అవుతా యని చెప్పా రు. ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రాయితి లేకుండా 10 ఇసుకకూ పన్లను అందిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసు కోవాలని చెప్పారు. మున్సిపల్ వార్డ్ అధికారి ఉదయ్, 34వ వార్డ్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్ కె. మన్సూర్, బీసీ కమిటీ సభ్యులు మోర ఆశన్న, వార్డ్ సభ్యులు, వార్డ్ సబ్యులు ఏనుగు జగదీశ్ రెడ్డి, భాగ్యరేఖ, తోఫిక్ పాల్గొన్నారు.

# రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝాకు ఉత్కృష్ట సేవా పతకం



**బెల్లంపల్లి, జూన్ 28(ప్రజాజ్యోతి):** పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే ఉత్కృష్ట సేవా పతకానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఎంపికైనారు. 2009 ఐపిఎస్., బ్యాచ్ కి చెందిన సీపీ వివిధ హొదా లలో సుదీర్ఘకాలం వృత్తిపరమైన నైపుణ్యంతో విధులు నిర్వర్తించి నందుకు గాను ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝాకి అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపినారు.

# టిజిపి ఈసెట్ ఫలితాల్లో నీలగిరి సాయి మిత్రకు 12వ ర్యాంకు

### సన్మానించి సత్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** తలమడుగు మండల కేంద్రా నికి చెందిన నీలగిరి మీనాక్షి, అశోక్ దంపతుల కుమార్తె సా యి మిత్ర తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఫిజికల్ ఎడ్యు కేషన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్ష లో 12వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా శనివారం జి ల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాం బర్ లో సాయి మిత్రను శాలు వాతో సన్మానించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలని ఆకాం క్షించారు. విద్యకు సంబంధించి తనవంతు సహాయ సహకారా లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొ న్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి పనులు





### గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జన్ మన్,ధర్తీ ఆబ, జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ (జుగా) ప థకాల ద్వారా పీవీటీజీ గిరిజ నుల అభివృద్ధికి చర్యలు తీ సుకుంటున్నామని గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ అన్నారు. శనివారం కేంద్ర ప్ర భుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకం ద్వా రా పీవీటీజీ గిరిజనుల అభివృ ద్ధికి ప్రణాళికలు రూపొందించా మన్నారు. పీవీటీజీ, ఇతర గిరి జన సామాజిక వర్గాలకు గ్రా మాల్లో ఇండ్లు, తాగునీరు, వి ద్యుత్, రోడ్లు, అంగన్వాడీ కేం ద్రాల ఏర్పాటు, మత్స్య సంప ద, పశు సంపద, సెల్ టవర్ల నిర్మాణం తదితర సదుపాయా లు ఏర్పాటు చేస్తామన్నారు. మొబైల్ వాహనాల ద్వారా వై ద్య సేవలు, రక్త పరీక్షలు నిర్వ హించి వ్యాధులు నిర్ధారించి చి కిత్స అందించారు. ఇంద్రవెల్లి మండలం హీరాపూర్, భీం పూర్ మండలంలో నీపాని, గా దిగూడ మండలంలో ఖాడికి, సంఘ్వి, పాట్నపూర్ ఆశ్రమ పాఠశాల,నార్నూర్ మండలం లో మంజరి,గిరిజన గ్రామాల్లో ప్రధానమంత్రి జుగా ద్వారా శి బిరాలు ఏర్పాటు చేసి ఆధార్ నమోదు, కులధ్రువీకరణ ప త్రాలు, బ్యాంకు ఖాతాలు, రేష న్ కార్డులు, జాబ్ కార్డులు ఇ స్తామని తెలిపారు.

## ఆదివాసులను అవమానించింది ప్రజాప్రభుత్వం కాదు

### మాజీ ఎంపీ సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజాజ్యోతి):** ఆదివాసి గిరిజ నులను ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ కానీ ప్రజా పాలన నేతలు కానీ ఏ మాత్రం అవమానించ లేద ని, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలు ఆది వాసి గిరిజనులను అనేక సార్లు అవమాన పరిచారని మాజీ ఎంపీ సోయం బాపూరావు ఆ రోపించారు. టైగర్ కారిడార్ ఏ ర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అప్పటి ప్రభుత్వం ఎమ్మెల్లే కోవలక్ష్మి పార్టీ కేంద్ర ప్రభుత్వానికి ప్రతి పాదన లు పంపినప్పుడు మీ నోరు ఎక్కడికి పోయిందని, అప్పుడు ఆది వాసులు గుర్తుకు రాలేదని మాజీ ఎంపీ సోయం బాపూరా వు ప్రశ్నించారు. ఇప్పుడు రాజకీయం కోసం ఆదివాసులను వాడు కోవడం సరైన పద్ధతి కా దన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి పాదనలు పంపితే బిజెపి పార్టీ ఆ మోదించలేదా అని బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబును ప్రశ్నించారు. మంత్రి జూపల్లి కృష్ణా రావు పత్రికా ముఖంగా ప్రజల సమక్షంలో జీవో 49 రద్దు చేస్తా మని చెప్పినా కూడా మీకు అర్థం కాకపోవడం విడ్డూరంగా ఉంద న్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసిన తప్పులు ఎక్కడ బహిర్గతం అవుతాయోనని ఇద్దరు ఎమ్మెల్యేలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ఆది వాసులకు మోసం చేస్తున్నారని, ఇలాంటి ఎమ్మెల్యేల మాటలు విని ఆదివాసులు మోసపోవద్దని సోయం బాపూరావు విజ్ఞప్తి చే శారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ఇవ్వాలి

### సామ రూపేష్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28, (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి గూడు కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండ లంలోని పలు ఏజెన్సీ గ్రామాలలో ఆ ఇళ్ల ని ర్మాణం జరగకుండా అటవీశాఖ అధికారులు అడ్డు కుంటున్నారని యువజన కాంగ్రెస్ అ సెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన స్థానిక అర్హులైన పేద ప్రజలకు కనీసం గూడు సౌకర్యం కూడా లేకుండా పోతుందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ లక్ష్యానికి అడ్డుపడ కుండా అర్హులైన పేద ప్రజలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే అవకాశంతో పాటు స్థానిక అ ట వీశాఖ అధికారులు వీటికి అడ్డుపడకుండా అను మతివ్వాలని జిల్లా అటవీశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్‌ను కలిసి వినతి పత్రం అంద జేశారు. సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ పరిశీలించి పర్మిషన్లు ఇచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. డిఎఫ్ఓను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు ఫైజుల్లా ఖాన్, యు-వజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, నాయకులు మేకల జితేందర్, అనుముల ఉదయ్ కిరణ్, యువజన కాంగ్రెస్ పట్టణఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఉన్నారు.




# మంత్రి హయాంలో నీరుగారుతున్న వైద్య వ్యవస్థ

### బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్

**ప్రజాజ్యోతి జూన్ 28(చెన్నూరు):** మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హయాంలో నియోజకవర్గంలో వైద్య వ్యవస్థ నీరుగారుతుందని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ ఆరోపించారు. శనివారం రోజున పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు ఆయన హయాంలోనే ప్రతిష్టాత్మకంగా వంద పడకల ఆసుపత్రి సైతంనిర్మాణం చేపట్టారని, నేడు ఇట్టి వంద పడకల ఆసుపత్రిని డెబ్బై పడకల ఆసుపత్రిగా కుదించేందుకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలను గురించి పట్టించుకోకుండా వైద్య సేవలను నీరు గార్చడమే కాకుండా వంద పడకల ఆసుపత్రిని డెబ్బై పడకలకు కుదించడం హాస్యాస్పదం అని, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పేదలకు మెరుగైన వైద్య సేవలు



అందించాలనే సంకల్పం చాలా గొప్పదని, ఒకవేళ ఆసుపత్రిని డెబ్బై పడకలకు కుదించివేస్తే తీవ్ర ఆందోళనలు చేపడతామని రాజా రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, నాయకులు సాధనబోయిన కృష్ణ, రాంలాల్ గిల్డా, ఎండీ నవాజోద్దీన్, రత్న సమ్మిరెడ్డి, అయిత సురేష్ రెడ్డి, రెవెళ్లి మహేష్, కొప్పుల రవీందర్, నయాబ్, భారతి, మహేందర్, సురేష్ రెడ్డి, సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూలిన సధర్మాట్ కెనాల్‌కు మరమ్మత్తులు చేపట్టాలి

### లింగాపూర్ రైతుల నిరసన



**కడెం,జూన్ 28 (ప్రజాజ్యోతి):** కూలిన సందర్మాట్ కెనాల్ గోడకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని లింగాపూర్ గ్రామ రైతులు డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కడెం మండలం లోని లింగాపూర్ పలు గ్రామా ల రైతులకు సాగు నీరు అందిస్తున్న సదర్మాట్ కెనాల్ కాలువ గోడ కూలీ నెల రోజులు గడు స్తున్నా ఇప్పటివరకు అధికారులు, నాయకులు ఎలాంటి చ ర్యలు తీసు కోలేదని, సధర్మాట్ కెనాల్ కింద ఉన్న పలు గ్రామాల రైతులు లింగాపూర్ కూలిన గోడ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. వర్షా కాలం మొదలైందని, కొన్ని రోజులలో సదర్మాట్ కాలువ నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అయినా కూడా మరమ్మ త్తులు చేపట్ట కపోతే కాలువ తెగి 15 గ్రామాల రైతుల పంట లు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం, గోసంపల్లె వద్ద సదర్ మాట్ కాల్వ ఒడ్డు తెగి రైతులు రెండు పంటలకు దూరమై చాలా నష్టపో యారని, మళ్లీ అలా జరగకుం డా అధికారులు వెంటనే కాలువ మరమ్మత్తులు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని రైతులు కో రారు.

## బదిలీపై వెళ్తున్న సీఐ, నూతన సీఐ సన్మానించిన గజానంద్ నాయక్

**నార్నూర్ జూన్ 28(ప్రజాజ్యోతి):** నార్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రహీం పాషా లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ శాలువతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. నిత్యం ప్రజలకు అందు



బాటులో ఉంటూ నిస్వార్ధ సేవలను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఏజెన్సీ ప్రజల చట్టపరమైన సమస్యల పరిష్కారానికీ కృషి చేయా లని కోరారు. కార్యక్రమంలో ఎస్సై అఖిల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మాజీ జెడ్పిటిసి బ్రిజులాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు లోకండే, దిగంబర్ ఆడే,దళిత రత్న నర్సింగ్ మోరే, డైరెక్టర్ దుర్గె కాంతారావు, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం సుభాష్ రాథోడ్, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్, ఆటో యూనియన్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, మమ్మద్ ఖురేషి, దళిత రత్న కోర్రల మహేందర్, చౌహాన్ ప్రకాష్, రాథోడ్ అశోక్, బషీర్, కరీం ఖాన్, షేక్ అహ్మద్, గుంజ చిన్నయ, ఝాడేదయానంద్, గణపతి, తానాజీ, హీరామన్, నరేష్, రవీందర్, స్వరాజ్, రమేష్, మోహన్ పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ




**బెల్లంపల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల్ జిల్లా బెల్లం పల్లి నియోజకవర్గంలో మోడీ క్యాం టీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ స్థానిక న్యాయవాది నల్లుల సంగీత పట్టణంలోని కాంటా చౌరస్తాలో అల్పాహారం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, రాము ఉపేందర్ పాల్గొన్నారు.